# నేటినుంచి నామినేషన్లు షురూ

నిర్మల్ టౌన్, నవంబర్ 2 : ఈ నెల 30 న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు నిర్మల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో రత్న కల్యాణి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదే శాల మేరకు ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 13న అభ్యర్థుల నామి నేషన్ల పరిశీలన, 15 నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటిస్తారని చెప్పారు. నిర్మల్ ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నుంచి నిర్వహించే ఈ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. 30న పోలింగ్, 3న ఫలితాల వెల్లడికి సైతం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నామినేషన్లు ప్రతిరోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను కార్యాలయంలో అందుబాటులో ఉంచామని చెప్పారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. నామినేషన్ వేసేవారు వంద మీటర్ల దూరం వరకు ర్యాలీ నిర్వహించుకునే అవకాశం ఉందని, లోనికి ఐదుగురు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. మీడియాకు అన్ని వివరాలను సంబంధిత అధికారుల ద్వారా అందిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎన్నికల నియమావళికి కట్టుబడి నామినేషన్ ప్రక్రియను సక్రమంగా పూర్తిచేసేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు.



నిర్మల్‌టౌన్ : మాట్లాడుతున్న రత్న కల్యాణి

### ముథోల్‌లో..

ముథోల్, నవంబర్ 2 : నామినేషన్ పత్రాల స్వీకరణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోమల్ రెడ్డి తెలిపారు. గురువారం ముథోల్‌లోని తహసీల్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్లు ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 5 వేలు, మిగితా వారు రూ. 10 వేల డిపాజిట్ చేయాలన్నారు. దీంతో పాటు వంద మీటర్ల దూరంలో ఉండాలని తెలిపారు. నామినేషన్ పత్రాల స్వీకరణ మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే సమయం ఉంటుందన్నారు. సమయం దాటిన తర్వాత లోపలికి అనుమతి ఉండదని వెల్లడించారు. నియమ, నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాల స్వీకరణ ఉంటుందని వివరించారు. ఈయన వెంట ముథోల్ తహసీల్దార్ అతిఖొద్దీన్‌తో పాటు తదితరులు ఉన్నారు.


ముథోల్ : మాట్లాడుతున్న అధికారి


జడ్పీటీసీకి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

# బీఆర్ఎస్‌లో చేరిన పెంబి జడ్పీటీసీ

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, నవంబర్ 2 : పెంబి జడ్పీటీసీ సభ్యురాలు(బీజేపీ) భూక్యా జానుబాయి గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ఆమె సాయంత్రం మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో చేరారు. ఆమెకు మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పూల మొక్కను అందించి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమెల్సీ దండె విఠల్, ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను తరలిరండి

ముథోల్, నవంబర్ 2 : భైంసాలో శుక్రవారం జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ముథోల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పేర్కొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడండి


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, హాజరైన రాజకీయ పార్టీల నేతలు

నిర్మల్ టౌన్, నవంబర్ 2 : ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ 3న వస్తుందని, వచ్చే నెల 3 న ఎన్నికల కౌంటింగ్‌తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీల నేతలు ముథోల్, ఖానాపూర్, నిర్మల్‌లో నామినేషన్ సందర్భంగా ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. ఎన్నికల నియమావళికి సంబంధించిన కరపత్రాలను బుక్‌లెట్‌లను పార్టీ నేతలకు అందజేశారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, నాయకులు జగన్మోహన్, హైదర్, రమేశ్, మజార్, రవి, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

# జాతీయ సదస్సులో ఆర్జీయూకేటీ వీసీ

బాసర, నవంబర్ 2 : కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయం ద్వారా నాణ్యమైన ఉన్నత విద్యను విస్తరించే అనే అంశంపై గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన సదస్సులో బాసర ట్రిపుల్‌ఐటీ వీసీ వెంకట రమణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విధానం అమలు వ్యూహాలను వ్యక్తీకరించడానికి విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించడం, పరిష్కారాలను కొనుక్కునేందుకు ఈ వేదిక సహాయ పడుతుందని అభిప్రాయపడ్డాడు. ఈ సమా వేశంలో ముఖ్యఅతిథులుగా యూజీసీ చైర్మన్, నీతి అయోగ్ వైస్ చైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్, ఏఐయూ అధ్యక్షుడు సుమన్‌బేరీ, ప్రొఫె సర్ జీడి శర్మ, పాల్గొన్నారు. గురువారం ఆర్జీయూ కేటీ బాసర, మేఘాలయాలోని సైన్స్ అండ్ టెక్నా లజీ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో ఇరు విశ్వవిద్యాల యాల్లో ఉన్న ప్రయోగశాలలు, సాంకేతిక కోర్సుల అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారం అందించడమే కాకుండా ఇంటర్ డిస్ప్లెరి కోర్సులకు రూపకల్పన చేస్తామని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వెంకటరమణ, మేఘాలయ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ గౌరీ దత్ శర్మ పేర్కొన్నారు.



మాట్లాడుతున్న వీసీ వెంకట రమణ

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ సీఈవో

ముథోల్, నవంబర్ 2 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ సీఈవో సాయారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండ లంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వ ర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కేంద్రా ల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు తదితరులు ఉన్నారు.

# రేపటి నుంచి సప్తాహ వేడుకలు ప్రారంభం

కుభీర్, నవంబర్ 2 : మండలంలోని పార్డి(కే)లోని దక్షిణ ముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో సప్తహ వేడుకలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. అనాదిగా ఈ సప్తమి వేడుకలను గ్రామస్తులందరూ కలిసి కట్టుగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఏడు రోజులు భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రతి రోజూ రాత్రి మహారాష్ట్ర నుంచి వచ్చే కీర్తన కారులు కీర్తనలు చేస్తారు. ఆయా గ్రామాల వార్ఖరీ భక్తులు, టాళ్కరీలు వందలా దిగా మంది తరలి వస్తారు.


దక్షిణముఖి ఆంజనేయస్వామి ఆలయం